02ATP27_02ATP27.qxd 22-02-2023 PM 10:47 Page 1



# అప్పుల పాలయ్యాం...తక్షణం బిల్లులు చెల్లించాలి...సర్పంచు





సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పవిత్ర , బిల్లులు చెల్లించాలంటూ అధికారులను నిలదీస్తున్న సర్పంచు సెదర్శన్‌రెడ్డి , సన్మానం చేస్తున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సలహాదారులు

డి.హిరేహాళ్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

సచివాలయాల్లో పలు రకాల అభివృద్ధి పనులుచేసి నెలలు గడుస్తున్నా నేటికి బిల్లులు చెల్లించక పోవడంతో సర్పంచులు అప్పుల పాలయ్యామని సోమలాపురం సర్పంచు సుదర్శన్‌రెడ్డి పి.ఆర్.మండల ఇంజనీర్ లక్ష్మీనారాయణను నిలదీశారు. బుధవారం డి.హిరేహాళ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మల్లాపురం పవిత్ర అధ్యక్షతన ఎంపీడీఓ భాష్కర్‌బాబు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమలాపురం, కాదలూరు, నాగలాపురం తదితర సచివాలయాల్లో సచివాలయ భవనం, ఆర్బీకే, వెల్‌నెస్, అంగన్వాడి కేంద్రాలు లాంటి భవనాలతో పాటు పలు అభివృద్ధి పనులు పూర్తిచేసి నెలలు గడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటికి సంబంధించిన బిల్లు అందక పోవడంతో వడ్డీల మీద వడ్డీలు పెరిగి తడిసి మోపుడయ్యాయని సర్పంచులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పంచాయతీరాజ్ శాఖాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. మార్చి వస్తోంది ఇప్పటికైనా ఎంపీపీ, ఎంపీడీఓ బాధ్యతగా వ్యవహరించి సర్పంచులకు మంజూరు కావాల్సిన బిల్లులు తక్షణం చెల్లించాలించేలా చర్యలు చేపట్టకపోతే సమస్య తీవ్రతరంగా మారుతుందని ఆయన ఈ సందర్భగా హెచ్చరించారు. పి.ఆర్.మండల ఇంజనీర్ చాకచక్యంగా వ్యవహరిస్తూ ఉత్తుత్తి మాటలతో కాలం వెళ్ళదీస్తూ కాలయాపన చేస్తూన్నారని బిల్లులు మంజూరులో శాఖా పరంగ ఏస్థాయిలో జాప్యం జరుగుతుందో రెట్టిపై చేయకపోవడం బాధాకరమన్నారు. మండల పరిధిలోని 16 పంచాయతీలు, 11 సెక్రెటియేట్లలోని సర్పంచుల అందరి పరిస్థి దీనావస్థలో ఉందని ఒత్తిడిచేసి పనులు చేయించుకున్న మీకు వారి భాధలు పట్టవా అని ఆయన అధికారులపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఎంపీపీ పవిత్ర కలుగచేసుకుని సమస్య పరిష్కారంకు తాను మండలస్థాయి అధికారులతో చర్చించి సకాలంలో బిల్లులు మంజూరుకు అన్ని విదాలా సహకరిస్తానని ఆమె సర్పంచులకు హామీ ఇచ్చారు.

**వ్యవసాయాధికారి ఎక్కడ...సభ్యుల ప్రశ్న :** వ్యవసాయాధికారి ఎక్కడ రైతులకు ఎప్పుడు ఆయన అందుబాటులో ఉండరు కనీసం మూడు నెలలకోసారి జరిగే మండల సర్వసభ్య సమావేశంకు కూడ హాజరు కాకపోతే వ్యవసాయశాఖ పరమైన సమాచారం ఎవరు అందిస్తారని సమావేశంలో పలువురు సభ్యులు ప్రశ్నించారు. సోమవారం గ్రీవియన్స్ డేలో కనిపించరు. ఏఓను తాము ఎక్కడ కలువాలి. ఆయన కార్యాలయంకు ఎప్పుడు తాళం వేసి ఉంటుంది. పంటలకు సంబందించిన సమాచారం, వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, క్రిమి సంహారక మందులు, సబ్సీడీలు తదితర సమాచారం తాము ఎవరితో తెలుసుకోవాలని సభ్యులు అడిగారు. మాకు సేవలందించనప్పుడు సచివాలయాలు, ఆర్బీకేలు ఈ వ్యవస్థ ఎందుకని, ప్రభుత్వం రైతుల కోసం ఖర్చు చేస్తున్న సొమ్ము సేవలందించని అధికారుల ద్వారా నీరు గారుతోందని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ మా మండలానికి చేందిన వారైనప్పిటికి వ్యవసాయాధికారి మండల సర్వసభ్య సమావేశంకు రాకపోవడం, రైతులకు అందుబాటులో ఉండక పోవడం శ్యోచనీయమని సభ్యులు వాపోయారు.

**అధికారులు సహకరించాలి...ఎంపీపీ సలహాదారులు :** ప్రజాప్రతినిధులకు సహకరించి వారి సమస్యలు పరిష్కరించి ప్రజల్లో వారికి గౌరవం పెంపొందేలా చూడాల్సిన బాధ్యత మండల స్థాయి అధికారులదేనని ఎంపీపీ సలహాదారులు వన్నూరుస్వామి పిలుపునిచ్చారు. మండల సమావేశం ముగింపు సందర్భగా ఆయన మాట్లాడుతూ సర్పంచులు, ఎంపీటీసీలు వారి పరిధిలో అభివృద్ధి పనులుచేసి బిల్లులు మంజూరుకాక ఇబ్బంది పడుతున్నారని ఎంపీడీఓ, మండల ఇంజనీరు, సచివాలయ ఇంజనీర్లు ఇతర సిబ్బందితో చర్చించి ప్రజాప్రతినిధుల ఇబ్బందులు తొలగించాలని ఆయన సూచించారు. అధికారులు ప్రజాప్రతినిధులకు సహకర్తి మండల అభివృద్ధి మరింత వేగవంత మవుతుందని అందరం కలసికట్టుగా మన మండలం, మన గ్రామాల అభివృద్ధికి మరింత కృషిచేసి ప్రజల మన్ననలు పొందుదామని ఆయన కోరారు.

**మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్‌కు సన్మానం :** మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్ మూడు నెలల తర్వాత తొలిసారిగా మండల సర్వసభ్య సమావేశంకు హాజరు కావడంతో జెడ్పీటీసీ హసీనాబాను, ఎంపీపీ, ఎంపీడీఓ, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీ సలహాదారులు తదితరులు ఆయనకు పూమాలలు వేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఈ మండల వాసిగా తాను రైతులకు సహకరించి వ్యవసాయాధికారులతో అధికారులతో రైతుల సమస్యల పరిష్కారం ప్రాధాన్యతనిస్తూ వారికి అండగా నిలుస్తానన్నారు. సన్మానం చేసినందుకు ఆయన అందరికి కృతఘ్నతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబందించి పాలనాపరమైన అభివృద్ధిని సభ్యులకు వివరించారు. నాగలాపురం, డి.హిరేహాళ్ వైద్యులు జశ్వంత్, నజ్‌రీన్‌లు వైద్యపరమైన అభివృద్ధి, జరుగుతున్న వైద్య సేవలు సభ్యులకు తెలిపి మండలం వైద్య సేవల పరంగా రెండవ స్థానంలో ఉందని సభ్యులకు తెలిపారు.

# వైఎస్ఆర్ లానేస్తం పథకం కింద జిల్లాలో 20 మంది లబ్దిదారులకు రూ.15.35 లక్షల లబ్ది

## - ఏజిపిఎం భాస్కర్‌రెడ్డి

పెనుకొండ, ఫిబ్రవరి 22 ప్రభాత వార్త :



మాట్లాడుతున్న ఏజిపిఎం భాస్కర్‌రెడ్డి

వైఎస్ఆర్ లా నేస్తం పథకం- 2022 కింద 20 మంది అర్హులైన యువ న్యాయవాదులకు 15,35,5000 రూపాయల నగదును రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని ఏజిపిఎం భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్రంలో వైఎస్ఆర్ లా నేస్తం నిధులను ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. మొత్తం 2,011 మంది జూనియర్ న్యాయవాదులకు రూ.5వేలు చొప్పున రూ.1 కోటి మొత్తాన్ని సీఎం జగన్ బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో జమా చేశారు. యువ న్యాయవాదులకు లా నేస్తం ద్వారా నెలకు రూ.5 వేల చొప్పున మూడున్నరేళ్లలో తాజా నిధులతో కలిపి 4,248 మందికి రూ.35.40 కోట్లు ఆర్థిక సాయం ప్రభుత్వం అందించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తగా న్యాయ వాద వృత్తిలో ప్రవేశించిన యువ న్యాయవాదులకు, వారి వృత్తిలో స్థిరపడే వరకు మొదటి మూడు సంవత్సరాలపాటు నెలకు 5వేలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. వైఎస్ఆర్ లా నేస్తం పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులు లా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలని, 35 ఏళ్లలోపు వయస్సు, తొలి మూడేళ్ల ప్రాక్టీస్ ఉండాలన్నారు. ఈ సందర్భంగా వైసిపి లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సీనియర్ న్యాయవాది ఎం.భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, వైసీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే శంకర్ నారాయణకు కృతజ్ఞతలుతెలిపారు. ఈ వైఎస్ఆర్ లా నేస్తం పథకం ద్వారా అర్హులకు నెలకు రూ.5వేలు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యువన్యాయవాదులకు రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎనలేనిదని, పేద కుటుంబాల్లోని యువ న్యాయవాదులు వృత్తిలో ఎదిగేందుకు వైఎస్ఆర్ లా నేస్తం పథకం ఎంతగానో ఉపయోగకరం అన్నారు. అదే విధంగా న్యావాదుల సంక్షేమం కోసం కార్పస్ ఫండ్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.

# ఒక్క అడుగుతోనే మార్పు మొదలవుతుంది

## చిత్రావతి ఇసుక బెంగుళూరులో దొరుకుతుంది
## లోకేష్ పాదయాత్రకు భారీగా తరలిరండి
## మండల పర్యటనలో పరిటాల శ్రీరాం



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరాం



గ్రామంలో పర్యటిస్తున్న పరిటాల శ్రీరాం

బత్తలపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాత వార్త : ఎవ్వడైనా, ఎక్కడైనా మార్పు ఒక్క అడుగుతోనే మొదలవుతుందని, ఆ అడుగు ఇప్పుడు లోకేష్ వేశారని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరాం అన్నారు. బుధవారం ఆయన మండలంలోని గరిశనపల్లి, దంపెట్ల, డి.చెర్లోపల్లి, ఓబుళాపురం, సంగాల పంచాయితీలలో పర్యటించి స్థానిక నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాలోకోష్ కుటుంబం చూడని పదవి లేదని, ఇపుడు ప్రజల కోసమే కుటుంభాన్నిన వదలి 400రోజులు, 4వేల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తున్నారన్నారు. అటువంటి లోకేష్‌కు మనం మరింత స్థైర్యం ఇచ్చేందుకు పాదయాత్రకు భారీగా ప్రజలు, టిడిపి శ్రేణులు తరలివచ్చి సంఘీభావం తెలియజేయాల్సిన అవసరం వుందన్నారు. పాదయాత్రలో లోకేష్‌కు ప్రజా సమస్యలు తెలియజేస్తే రేపు పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కారం చూపేందుకు దృష్టి పెడతారన్నారు. నియోజకవర్గంలో నాలుగు రోజుల పాటు లోకేష్ పాదయాత్ర వుంటుందన్నారు. లోకేష్ అధికార పార్టీ నాయకులకు, వారు పెడుతున్న కేసులకు భయపడకుండా ముందుకు సాగుతున్నారన్నారు ధర్మవరం నియోజకవర్గం టిడిపికి బలమైన ప్రాంతమని, లోకేష్‌కు బ్రహ్మరథం పట్టాలన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించి అధికార పక్షం గర్వాన్ని అణచాలన్నారు. వైకాపా పార్టీకి రోజులు దగ్గర పడ్డాయన్నారు. మండలంలోని చిత్రావతి నది ఇసుక బెంగుళూరులో దొరుకుతోందని, ఈ పాంత ప్రజలు ఇల్లు కట్టుకోవాలంటే మాత్రం దొరకని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. కొందరు వ్యక్తులు చిత్రావతి నది నుండి ఇసుకను బెంగుళూరుకు తరలించి లక్షలు కూడబెట్టుకుంటున్నారన్నారు. దీంతో ఇక్కడ భూగర్భజలాలు అడుగంటి రైతుల పంటల సాగుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఇసుక అక్రమ రవాణాపై టిడిపి నాయకులంతా కలసికట్టుగా పోరాడాలని, దానికి తనవంతుగా కలసి వస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, గోనుగుంట్ల అమర్‌నాథ్ చౌదరి, సురేంద్ర, మండల ప్రదాన కార్యదర్శి రవీంద్ర, చల్లా శ్రీనివాసులు, సుబ్బరాయుడు, జగ్గు, నాగభూషణ. రామ్మోహన్‌రెడ్డి, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# కర్నాటకకు అక్రమంగా తరలిస్తున్న 85 బస్తాల పీడీఎస్ బియ్యం స్వాధీనం

## -తిప్పయ్యన్నదుర్గకు చెందిన లగేజీ వాహనం సీజ్, నలుగురిపై కేసు నమోదు -లత్తవరం క్రాస్‌లో పట్టుకున్న విజిలెన్స్, సివిల్ సప్లయిస్ అధికారులు



పట్టుబడిన రాయితీ బియ్యం తరలిస్తున్న వాహనంతో అధికారులు

ఉరవకొండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :

కర్నాటక రాష్ట్రం పావగడకు అక్రమంగా తరలిస్తున్న 85 బస్తాల ప్రజా పంపిణీ బియ్యం (41 క్వింటాళ్లు) స్వాధీ నం చేసుకొని బియ్యం తరలిస్తున్న బొలేరో లగేజీ వాహనంను సీజ్ చేసినట్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఎం.రామారావు, ఏఈఈ జి.రవీంద్రనాథ్, ఉరవకొండ సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహాశీల్దార్ డి.రమేష్‌బాబు తెలిపారు. జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇంచార్జ్ ఎస్పీ కె.తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు, అనంతపురం డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి పర్యవేక్షణలో కచ్చితమైన సమాచారంతో బుధవారం ఉదయం 6 గంటల సమయంలో పట్టణ శివారు లత్తవరం క్రాస్ అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో సంయుక్తంగా దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో కర్నాటక రాష్ట్ర తిప్పయ్యన్నదుర్గకు చెందిన బొలేరో లగేజీ వాహనం (కేఏ64 3730)ను సీజ్ చేసి బియ్యం తరలిస్తున్న వ్యాపారి ఉరవకొండకు చెందిన గందోడి మారేష్, వాహనం ఓనర్ సదాశివప్ప, డ్రైవర్ పావగడ తాలుకా కొత్తగూడెంకు చెందిన కె.ఆర్.అక్షయ్, కూలీ లత్తవరం తాండాకు చెందిన రమావత్ రాజశేఖర్‌నాయక్‌లపై ఈసీ చట్టం 1955లోని 6(ఎ) ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవడంకోసం క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందనా న్నరు. వ్యాపారి లత్తవరం, లత్తవరం తండా, షేక్షానుపల్లి గ్రామాల్లో రేషన్‌కార్డు లబ్దిదారుల నుండి కిలో 10 చొప్పున పీడీఎస్ బియ్యాన్ని కొనగోలుచేసి దాన్ని పావగడకు తరలించి అక్కడ కిలో 19 రూపాయల చొప్పున విక్రయించడానికి తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పట్టుబడిన బియ్యాన్ని వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఎంఎల్ఎస్ పాయింట్‌లో స్టాకిస్టు చంద్ర ఆధ్వర్యంలో భద్రపర్చినట్లు వివరించారు.

# బ్రహ్మోత్సవాలను సమిష్టిగా విజయవంతం చేద్దాం..!

## - సమన్వయ సమావేశంలో అధికారులకు పిలుపునిచ్చిన ఆర్డీఓ జె.రవీంద్ర



సమావేశంలో మాట్లాడుతన్న ఆర్డీఓ జె.రవీంద్ర

**ఉరవకొండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి (శ్రీ కరిబసవస్వామి) బ్రహ్మో త్సవాలను సమీష్టిగా విజయవంతం చేద్దామని గుంతకల్లు ఆర్డీఓ జె.రవీం ద్ర పిలుపునిచ్చారు. ఈనెల 24వ తేదీ నుండి మార్చి 3వ తేదీ వరకు జరుగ నున్న ఉరవకొండలోని గవిమఠ స్థిత శ్రీ చంద్రమౌ ళీశ్వరస్వామి బ్రహ్మోత్స వాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం బుధవారం పట్టణంలోని మండల రెవిన్యూ కార్యాల యంలో ఆర్డీఓ అధ్యక్షతన జరుగగా తహాశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్, గవిమ ఠం సహాయ కమీషనర్, మేనేజర్ కె.చిట్టెమ్మ,ఎంపిడిఓ చంద్రమౌళి, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి, అగ్నిమాపకశాఖ అధికారి భీమలింగయ్య, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఏఈ ఫమీదా, ఆర్‌అండ్‌బీ ఏఈ కావ్య, విద్యుత్ ఏఈ గురుమూర్తి ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఆర్డీఓ మాట్లాడుతూ బ్రహ్మోత్సవా లకు ముఖ్యంగా మార్చి 1వ తేదీన జరిగే బ్రహ్మరథోత్సవం రోజు దాదాపు లక్ష మంది వరకు ప్రజలు పాల్గొనే అవకాశాలుంటాయని అంచనాలు ఉన్నాయని వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, నీడ సౌకర్యం తదితరాలు కల్పించాలని ఆర్డీఓ ఆదేశించారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభం నుంచే ఉచిత వైద్య శిబిరం, మందులు అందుబాటులో ఉంచాలన్నారు. 2న లంకాదహనం



హాజరైన వివిధ శాఖల అధికారులు

రోజు బాణాసంచా పేల్పడానికి అనుభవజ్ఞులను రప్పిస్తున్నామని పోలీసుశాఖ సహకరిస్తే కార్య క్రమం కల్లు మిరమిట్లు గొలిపేలా నిర్వహిస్తామని మఠం సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ అన్నారు. బ్రహ్మోత్సవాల్లో అగ్నిప్రమాదాలు జరుగకుండా ప్రధా నంగా లంకాదహనం రోజు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక వాహనాన్ని 108 అంబులెన్స్‌ను అందుబాటులో పెట్టుకోవాలని ఆర్డీఓ జె.రవీంద్ర సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, ప్రచారాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎన్నికల నియమావళి పర్యవేక్షణ అధికారులకు సూచించారు. రథోత్సవం రోజు రథంలో పెద్ద స్పీకర్లతో కూడిన మైకు, డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎస్ఐ టి.పి.వెంకటస్వామి కోరారు. షార్ట్ సర్క్యూట్ ఏర్పడి విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా ఉత్సవాల్లో దుకాణదారులకు తగిన సూచనలు అందించాలని ఆర్డీఓ సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహాశీల్దార్ గురుప్రసాద్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహాశీల్దార్ ప్రతాప్‌రెడ్డి, ఆర్ఎస్ డిప్యూటీ తహాశీల్దార్ మునీంద్ర, ఈఓఆర్‌డీ దామోదర్‌రెడ్డి, ఆర్ఐ మంజుల, పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్టీసీ అధికారులు, వీఆర్ఓ నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ



విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

లేపాక్షి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలోని విద్యార్థులకు స్థానిక హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో 10వతరగతి, ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం చదువుతున్న 120 మంది విద్యార్థులకు బుధవారం ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్య క్రమం ప్రిన్సిపాల్ నీలిమ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ శ్రీధర్‌గౌడ్, భగీరథి టెక్స్‌టైల్స్ నవీన్‌చం ద్ర, కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు అంజప్ప మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా బాగా చదువుకునే విద్యార్థులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని గతంలో కూడా కళాశాల యూనిఫాం, కళాశాల ఫీజులు, జామెంట్రీబాక్స్, పెన్నులు, నోటుపుస్తకాలు, తదితర సామాగ్రిని అందచేయడం జరిగిందన్నారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు అభ్యసించాలని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూపు ఆధ్వర్యంలో విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల కమిటీచైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా విద్యార్థులు భక్తిశ్రద్ధలతో సరస్వతిపూజ నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# వేసవి దృష్ట్యా నీటి చలివేంద్రం ఏర్పాటు

## -రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన అబ్దుల్ రహీంసాబ్



నీటి చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అబ్దుల్ రహీంసాబ్, నిర్వాహకులు పి.జి.ఎస్.మాబు తదితరులు

ఉరవకొండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : పట్టణంలోని కూరగాయల మార్కెట్ మండి ప్రాంతంలో పి.జి.ఎస్.మాబు తన సొంత ఖర్చుతో శుద్ధ నీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం మధ్యాన్నం అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన అబ్దుల్ రహీంసాబ్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా పి.జి.ఎస్.మాబు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల సౌకర్యార్థం గడిచిన ఆరేళ్లుగా ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. కాగా మధ్యాన్నం స్థానికులకు అన్నదాన కార్యక్రమం కొనసాగింది.

# మేధోసంపత్తి హక్కులపై జాతీయ వెబినార్

## -ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఐపీఏయం ఆధ్వర్యంలో నిర్వహణ



వెబినార్‌లో మాట్లాడుత్న ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎన్.కె.అరుణజ్యోతి



హాజరైన విద్యార్థులు

ఉరవకొండ, ఫిబ్రవరి 22 ప్రభాత వార్త : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు కళాశాల, కేంద్ర ప్రభుత్వ సంస్థ చెన్నైకు చెందిన ఎన్ఐపీఏయం ఆధ్వర్యంలో మేధోసంపత్తి హక్కులపై జాతీయ వెబినార్ జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎస్.కె.అరుణజ్యోతి మాట్లాడుతూ మేధోసంపత్తి హక్కులు దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో ఎంతో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా॥కె.యం.రాజేష్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ప్రతి పౌరుడు మేధోసంపత్తి హక్కులు, వాటి పరిరక్షణ గురించి తెలుసుకోవడం ఎంతో అవసరమన్నారు. న్యాక్ కో ఆర్డినేటర్ డా॥కె.హనుమంతరెడ్డి మాట్లాడుతూ ప్రపంచీకరణ కారణంగా మన దేశ ఆర్థిక వ్యవస్థలో పెను మార్పులు సంభవిస్తున్నాయని మరింత ఆర్థిక పురోగతి సాధించడానికి మేధోసంపత్తి హక్కులు దోహదపడుతాయని అన్నారు. మేధోసంపత్తి హక్కుల పర్యవేక్షకులు కె.వీరరాఘవులు మాట్లాడుతూ మేధోసంపత్తి హక్కుల ప్రాధాన్యత, హక్కులు పొందే విధానం, రక్షణ గూర్చి వివరించారు. కాపిరైట్, ట్రేడ్మార్క్, సృజనాత్మక అంశాలను ఉదహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి.నాగజ్యోతిర్మయి. ఎస్.నారాయణస్వామి, డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎ.అల్తాఫ్, బి.గోపి. కె.సుజాత, డా॥పి.రమేష్‌బాబు, బి.శివప్రసాద్, బి.రామాంజినేయులు, యం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరెమ్మ దేవాలయ నిర్మాణంకు విరాళం



విరాళం ఇస్తున్న ఎంపీపీ

డి.హిరేహాళ్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : మండలంలోని జాజరకల్లు గ్రామంలో నిర్మాణంలో ఉన్న కరెమ్మ దేవాలయంకు ఎంపీపీ దంపతులు పవిత్ర, వన్నూరుస్వామి విరాళం అందించారు. బుధవారం వారిని కలుసుకున్న దేవాయ కమిటీ సభ్యులు రవి, హనుమంతులకు రూ.5000లు విరాళంగా ఇచ్చారు. విరాళం అందకున్న సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపి ఆ అమ్మవారి ఆసిస్సులు ఎల్లప్పుడు మీకు మీ కుటుంబ సభ్యకు ఉండాలని వారు ఈ సందర్భంగా తెలుపుకున్నారు.

# కెంకెరలో ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా



ట్యాంకర్ ద్వారా తాగునీరు అందిస్తున్న దృశ్యం

అమరాపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :

మండల పరిధిలో కెంకర గ్రామం నందు తాగునీటి ఎద్దడి నివారణ కోసం ఎంపిడిఓ మునిస్వామి ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ తిప్పేస్వామి, గ్రామ కార్యదర్శి నరేష్‌బాబులు ప్రత్యేక ట్యాంకర్ల ద్వారా తాగునీటి సౌకర్యాన్ని కెంకెర గ్రామంలో కల్పించారు. ముఖ్యంగా గ్రామంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నందున ప్రజల విన్నఫం మేరకు ట్యాంకర్లు ఏర్పాటు చేసి తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టారు.

# ఓపెన్ ఇంటర్‌కు దరఖాస్తు చేసుకోండి

## -జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ఎన్.మమత

**ఉరవకొండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** ఓపెన్ ఇంటర్‌కు అర్హత కల్గిన విద్యార్థినీ విద్యార్థులు ఈనెల 27వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ఎన్.మమత తెలిపారు. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం 10వ తరగతి ఉత్తీర్ణులై అడ్మిషన్ పొందనివారు, ఇంటర్ మధ్యలో వదిలేసినవారు, విద్యాసంవత్సరం పూర్తీ చేయనివారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీరికి ఏప్రిల్ నెలలోనే పరీక్షలు ఉంటాయని ఇతర వివరాలకు కళాశాలలో లేదా జిల్లా కార్యాలయంలో సంప్రదించాలన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు 200 రూపాయలు, అడ్మిషన్ ఫీజు 5 సబ్జెక్ట్‌ల వరకు 1,400 రూపాయలు, మైగ్రేషన్ కమ్ టీసీ 200 రూపాయలు, లేట్ ఫీజు 500 రూపాయలు ఉంటుందని ఇందులో అడ్మిషన్ ఫీజులో మాత్రం అన్నివర్గాలకు చెందిన మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలు, డెఫినెట్లీ అబ్‌లెడ్ పర్సన్స్, ట్రాన్స్ జెండర్స్, ఎక్స్ సర్వీస్‌మెన్, వారి పిల్లలకు రాయితీ ఉంటుందని వారు 1,100 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.

# 23న చేపల చెరువు వేలం

అగళి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :

23వ తేది గురువారం 10 గంటలకు ఇనగలూరు సచివాలయం వద్ద ఇనగలూరు చెరువులో చేపల పెంపకానికి వేలం వేయనున్నట్లు ఇఓఆర్డీ పద్మా, పంచాయితీ కార్యదర్శి ఫణిరాజు తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు రూ.5వేలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలన్నారు. 23, 24 సంవత్సరానికిగాను చెరువులో చేపల పెంపకానికి వేలం వేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వేలం పాట దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# శ్రీ చంద్రమౌళీశ్వరుని రథాన్ని పరిశీలించిన ఆర్‌అండ్‌బీ ఏఈ కావ్య

## -మార్చి 1న రథోత్సవం నిర్వహణకు ఫిట్‌నెస్‌పై క్షేత్ర పరిశీలన



రథాన్ని పరిశీలిస్తున్న ఆర్‌అండ్‌బీ ఏఈ కావ్య

ఉరవకొండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :

గవిమఠ సంస్థానంకు చెందిన శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి రథాన్ని రోడ్లు భవనాలశాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కావ్య బుధవారం పరిశీలించారు. ఈనెల 24 నుండి మార్చి 3 వరకు బ్రహోత్సవాలు జరుగనుండగా మార్చి 1న రథోత్సవం నిర్వహించడానికి ఆర్‌అండ్‌బీ శాఖ ఫిట్‌నెస్ సర్టిఫికేట్ జారీ చేయాల్సి ఉంది. ఇందులో భాగంగా రథం లాగడానికి అనువుగా ఉందా లేదా అన్న అంశాలపై ఏఈఈ ఆరా తీశారు. రథం ఎలాంటి ఇబ్బందులు లేకుండా కదులుతుందా చక్రాలు, శిఖరం అన్ని బాగున్నాయా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ వర్క్ ఇన్‌స్పెక్టర్ సుంకన్న, గవిమఠం సీనియర్ సహాయకులు నారాయణస్వామి ఉన్నారు.

03ATP22_03ATP22.qxd 22-02-2023 PM 11:23 Page 1



# ఉపాధ్యాయులకు అండగా ఉంటానని హామీ ఇస్తున్నా..

## - అట్టహాసంగా ఒంటేరు శ్రీనివాసులరెడ్డి నామినేషన్ - తరలి వచ్చిన ఉపాధ్యాయ సంఘాలు, అభిమానులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

సమస్యల వలయంలో చిక్కుఉని నిరాశవాదంలో కూరుకుపోయిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి వారికి అండగా నిలుస్తానని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి హామీ ఇచ్చారు. అనంతపురంలో బుధవారం ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేశారు. పలు ఉపాధ్యాయ సంఘా లతో పాటు వేలాది ఉపాధ్యాయులు తరలివచ్చారు. నామినేషన్ ప్రక్రియకు ముందు స్థానిక శివ బాలయోగి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిచినా నిరాశ చెందకుండా ఉపాధ్యాయుల సమస్యల కోసం పలు విధాలుగా పోరాటాలు చేశానని, ఏకీకృత సర్వీసు నిబంధనలు అమలుకు రాష్ట్రపతి నుంచి గెజిట్ తీసుకొచ్చానని, సిపిఎస్ ఉద్యోగుల కోసం ఫ్యామిలీ ఫించన్, గ్రాట్యుటీ సౌకర్యాల ఉత్తర్వులు సాధజంచామని, వేలాది భాషా పండితుల పదోన్నతుల కోసం శ్రమించానని, వీటితోపాటు ఎన్నో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుండే సాధజంచి పెట్టానని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఫోర్టో రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానుమూర్తి, ఆర్జెయుపి రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్తోజు వీరబ్రహ్మాం, గునిశెట్టి శ్రీనివాసులు, బాలకృష్ణ, ఎస్ఎల్టీఏ రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండయ్య, శివా నందరెడ్డి, జాతీయ పాత పింఛన్ పోరాట సమితి జాతీయ నాయకులు పాలేల రామాంజినేయులు యాదవ్, డిటిడబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షులు పెద్దన్న, ఏపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ కుమార్, ఎంఎస్పీ టిఏ రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్‌రెడ్డి, ఆపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర ప్రసాద్, ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిలు రవికుమార్, నరసింహులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాంప్రసాద్‌రెడ్డి, పూర్వ అధ్యక్షులు రఘురామిరెడ్డి, ఏపి ఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్షులు విజయభాస్కర్, ఎంటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటరెడ్డి, పిడి అసోషియేషన్ రాష్ట్ర నాయకులు బ్రాకర్, నరసింహారెడ్డి, గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు శివయ్య, యస్ యల్ టిఏ జిల్లా నాయకులు ఆదిశేషయ్య, వేణుగోపాల్, తులసిదాస్ తిమ్మప్ప, ప్రతాప్‌రెడ్డి, ఆనందరెడ్డి, రవికుమార్, మోహన్‌బాబ, జగన్ ఈశ్వర్‌రెడ్డి, ఎన్‌టిఏ ప్రేమ నాథ్‌రెడ్డి, వేమయ్య, శంకర్ నరసింహమూర్తి వలి, యం టి యఫ్ సిద్దగిరి శీన, అపాస్ ఎర్రిస్వామి, పిడిలు గోపాల్‌రెడ్డి శీన తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

# ఫైనల్ ఇయర్ ఎంబిబిఎస్ ఫలితాల్లో రాష్ట్రంలో అనంత మెడికోలదే హవా

## - ఫైనల్ ఇయర్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన 2018వ బ్యాచ్ మెడికోలు - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మెరుగైన అత్యుత్తమ ఫలితాలు సాధించిన మన అనంత వైద్య కళాశాల మెడికోలు - అనంత మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ మైరెడ్డి నీరజ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మైరెడ్డి నీరజ మాట్లాడుతూ.. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఫైనల్ ఇయర్ ఎంబిబిఎస్ పార్ట్-2 పబ్లిక్ పరీక్షలలో రాష్ట్రంలోనే అత్యుత్తమ ఫలితాలను ఇక్కడ ఫైనల్ ఇయర్ చదువుతున్న 2018వ బ్యాచ్ వైద్య విద్యార్థులు సాధించడం కళాశాల ప్రగతికి నిదర్శనమని, ఇంత మంది విజయాన్ని కళాశాలకు అందించినందుకు 2018వ బ్యాచ్ విద్యార్థులకు శుభాభినందనలు తెలిపారు. ఈ కళాశాల చరిత్రలోనే ఫైనలియర్‌లో ఇద్దరు డిస్టెన్షన్లు సాధించడం, 68 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం ఇదే ప్రథమమని, ఇది మా వైద్య కళాశాల ప్రగతికి సోపానమని తెలిపారు. మొత్తం 103 మంది పరీక్షకు హాజరు కాగా 98 మంది ఉత్తీర్ణులయ్యారని, అందులో ఇద్దరు విద్యార్థులు డిస్టింక్షన్‌లో పాస్ అయ్యారని, ఫైనల్ ఇయర్‌లో డిస్టింక్షన్‌లో రావడం కళాశాల చరిత్ర లోనే ఇదే ప్రథమమని, 68 మంది ప్రథమ శ్రేణిలో, 28 మంది ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఇక్కడ వైద్య కళాశాలలోని ఉపాధ్యాయుల అత్యుత్తమ బోధన, కళాశాల విద్యార్థుల ప్రతిభ ఇంత మంచి విజయాలు సాధించడంలో దోహదపడ్డాయని తెలిపార. ప్రభుత్వ సర్వజన వైద్య పర్యవేక్షకుడు ఆచార్య డాక్టర్ రఘునందన్, సహాయ పర్యవేక్షకుడు ఆచార్య డాక్టర్ రామస్వామి, మెడికల్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఆరేపల్లి శ్రీదేవి, డాక్టర్ కెఎల్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ షారోస్ సోనియా, ఫైనల్ ఇయర్ విభాగ ము ప్రధాన విభాగాధిపతులు, ఇతర డాక్టర్లు మెడికోలను అభినందించారు.

# హెచ్‌ఎంలపై విద్యాశాఖ కక్ష సాధింపు సరికాదు

## - పశ్చిమ రాయలసీమ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జివి.నారాయణరెడ్డి



నామినేషన్ వేస్తున్న పశ్చిమ రాయలసీమ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జివి.నారాయణరెడ్డి



మాట్లాడుతున్న పశ్చిమ రాయలసీమ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జివి.నారాయణరెడ్డి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జివి.నారాయణరెడ్డి పలు సంఘాల మద్దతుతో బుధవారం కలెక్టరేట్‌లో నామినేషన్ దాఖలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖను విద్యాశాఖ ఉన్నత అధికారులు ఈమధ్య కాలంలో ఒక ప్రయోగశాలగా తయారు చేసి, ఉపాధ్యాయుల, ప్రధానోపాధ్యాయుల మనోభావాలు దెబ్బతీసే విధంగా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. గత కొంత కాలంగా కంసిస్టె ంట్ రిథమ్ యాప్ నిర్వహణ పేరుతో గ్రామ/ వార్డు సచివా లయాల్లో ఉండే వెల్ఫేర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్స్, మహిళా పోలీస్‌లను పాఠశాలలకు పంపించి, పాఠ శాల ప్రధానోపాధ్యా యులమీద పెత్తనం చేసేలా విద్యాశాఖున్నతాధికారులు కక్ష సాధింపు చర్యలకు పూను కోవడం విచారకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జివి.నారాయ ణరెడ్డితో పాటు సోదర మద్దతు సంఘాలైన డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.నరహరి, స్కూల్ అసిస్టెంట్స్ సంఘం, పార్ట్ టైమ్ ఇన్‌స్ట్రక్టర్స్ సంఘం, అమరావతి, ప్రధానో పాధ్యా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.ఓంకార యాదవ్, అనంతపురం జిల్లా అధ్యక్షులు యం.జయరామిరెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు జివి.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి

అనంతపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా కేంద్రంలో టవర్‌క్లాక్ వద్ద బుధవారం ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 176వ వర్ధంతి వేడుకలను ఏపి రెడ్డి సంఘం ఆధ్వర్యంలోనిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుకర్‌రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈసం దర్భంగా వక్తలు మాట్లాడుతూ.. బ్రిటీష్ వారిని ఎదిరించి వారిని ముప్పు తిప్పలు పెట్టించి గడగడలాడించి ప్రజలలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించారన్నారు. దేశంలో ఆంగ్లేయు లను ఎదిరించి తొలి స్వాతంత్రయ ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు. సిపాయిల తిరుగుబాటుకు అపదేళ్ల ముందే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేశారన్నారు. 1847 ఫిబ్రవరి 22వ తేది జెర్రేటి వద్ద బహిరంగంగా ఉరితీసింది బ్రిటీష్ ప్రభుత్వం, స్వాతంత్ర్యం కోసం పోరాడిన విప్లవకారుడు 1877 వరకు ఉయ్యాల వాడ నరసింహారెడ్డి తలని 30 ఏళ్లపాటు కోయిలకుంట్ల కోటలో ఊరి వాకిట వేలాడదీశారన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పే రు మీద పోస్టల్ స్టాంపును విడుదల చేశా రు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గట్టిరెడ్డి బయపరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు రేనాటి నాగేశ్వరరెడ్డి, ప్రచార కార్యదర్శి రామకృష్ణారెడ్డి, రేనాటి వెంకట రామిరెడ్డి, కార్యవర్గ సభ్యులు పాటిల్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని నిర్వహిస్తున్న దృశ్యం

# తహశీల్దార్లకు మెమోరాండం సమర్పించే కార్యక్రమం విజయవంతం

## - ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భానుమూర్తి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ తలపెట్టిన దశల వారీ పోరాట కార్యక్రమం ఈ నెల 14 నుంచి 17 వరకు నిర్వహించి జయప్రదం చేసినందుకు అనంతపురం జిల్లా శాఖకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భానుమూర్తి పేర్కొన్నారు. బుధవారం వారు సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఉపాధ్యాయులకు డిప్యూటేషన్ అని, తాత్కాలిక ప్రమోషన్లని, వర్క్ అడ్జస్ట్‌మెంట్ లంటూ పంపిస్తూ గందరగోళానికి ప్రభుత్వం తెరలేపిందని, విద్యా రంగం పట్ల ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల వలన నేడు దుస్థితి దాపురించిందని తెలియజేశారు. ఈ సందర్భంగా మా సమస్యలను పరిష్కరించాలని పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే నియమించాలి, ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి తప్పించాలి, 11వ నేతల సవరణలోని అసం గతాలను తొలగించాలి, పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను మంజూరు చేయాలి, ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు ఇవ్వాలి, పని సర్దుబాటు పేరుతో జరిగిన అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలి, పిఎఫ్, ఏపి జివ్ ఐ, జిఐఎస్ తుది చెలి ంపులు, రుణాలు తక్షణం చెల్లించాలి, 3, 4, 5 తరగతుల విలీనాన్ని రద్దు పరచాలి, ఖాళీగా ఉన్న 50 వేల పోస్టులు భర్తీ చేయాలి, మున్సి పల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలి, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు జారీ చేయాలి కెజిబి విలు, మోడల్ స్కూల్‌లలో వార్డెన్, వాచ్‌మెన్ ఇతర బోధనేతర సిబ్బ ంది పోస్టులను మంజూరు చేసి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామ్ సుంద ర్‌రెడ్డి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి రఘురామయ్య, రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ ముత్యాలప ్ప, అనంతపురంజిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, కర్నూల్ నాగరాజు, నంద్యాల రామచంద్రారెడ్డి, కడప నాగరాజు, భాస్కరరెడ్డి, అర్షద్ తదితర నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భానుమూర్తి

# మృత్యుంజయ హోమం రాజ్యాంగ విరుద్ధం

## - అపకపోతే అడ్డుకుంటాం : సాకే హరి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

రాజ్యాంగ విరుద్ధంగా విశ్వవిద్యాలయాల్లో హోమాలు చేస్తామనడం పనికి మాలిన చర్యగా ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. బుధవారం జిల్లా అదనపుఎ స్పీ నాగేంద్రుడుని కలిసి వర్సిటీలో జరప తలపెట్టిన మృత్యుంజయ హోమంను ఆపాలని విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. శ్రీ కృష్ణ దేవరాయ యూనివర్సిటీ విసి రామకృష్ణరెడ్డి, రిజిస్ట్రార్ లక్ష్మయ్యలు వరస చావులకు విరుగుడు హోమాలు చేయాలని దీనికి ఉద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. హోమాలు మూఢాచారాలకు నిదర్శనమని ఆపకపోతే విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అడ్డుకుని తీరుతామన్నారు. కార్యక్ర మంలో విద్యార్థి యువజన సంఘాల అధ్యక్షులు కసాపురం ఆంజినేయులు, పిడిఎస్‌యు వీరేంద్ర ప్రసాద్, బండారు శంకర్; బిఎస్ఎఫ్ మూర్తి, ఎఎస్‌యు అలకుంట వెంకటేష్, మాల మహానాడు జోల్లు ఓబులరాజు, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రేకుల కుంట రామాంజినేయులు, రామకృష్ణ, చెన్నకేశవ, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

# ఇగ్నో డిగ్రీ, పిజి కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

జనవరి 2023 సెషన్‌కుగాను ఇగ్నోనౌ అందించే పలు సర్టిఫికెట్, డిప్లొమా, బాచిలర్స్ డిగ్రీ, పిజి కోర్సులలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువును ఫిబ్రవరి 28 వరకు పొడిగించినట్లు స్థానిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల, అనంతపురంలో ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ యం.మురళీమోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సిఏ, ఐసిడబ్ల్యూఏ కంపనీ సెక్రెటరీ కోర్సు చదువు తున్న విద్యార్థులకు ఇగ్నో అందించే ప్రత్యేక బికాం అండ్ ఎంకాం కోర్సులకు కూడా ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఎంబిఏ కోర్సుకు అడ్మిషన్ పొందదలచిన అభ్యర్థులు ఎంట్రెన్స్ పరీక్ష రాయవలసిన అవసరం లేదని, 3 సంవత్సరాల డిగ్రీ కోర్సులో 50 శాతం మార్కులతో ( రిజర్వేషన్ క్యాటగిరి వారికి 45శాతం మార్కులు) ఉంటే చాలని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు బిఏ, బికాం, కోర్సులకు ఫీజు చెల్లించవలసిన అవసరం లేదని, కోర్సు ఫీజులో పూర్తి మినహాయింపు వర్తిస్తుందన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 28లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు 9440426895, 08554-235970 నెంబర్లలో సంప్రదించ వచ్చన్నారు.

# వైసీపీ జిమ్మిక్కులు ఇక సాగవ్.. భవిష్యత్తు టిడిపిదే

## - ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి నేత బొల్లు శ్రీనివాసరెడ్డి.

పామిడి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

వైసీపీ జిమ్మిక్కులు ఇక సాగవని ప్రజలు చంద్రబాబునాయుడు పక్షాన ఉన్నారని భవిష్యత్తు టిడిపిదేనని ఆపార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పామిడి గ్రామపంచాయతీ పరిదిలోని 13, 14వ వార్డుల్లో బుధవారం సాయంత్రం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మహబూబ్‌బాషాతో కలిసి పాల్గొన్న టిడిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రైతులు, మహిళలు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. జగనో ్మహన్‌రెడ్డి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్థవ్యస్థంగా మార్చివేయటం ద్వార రాష్ట్రం అప్పుల ఊభిలో కూరుకుపోయి అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. నియంతృత్వ పోకడలను అవలంభిస్తున్న పాలకులు రాష్ట్రాన్ని అందకారంలోకి నెడుతుండటంతో ప్రజలు జీవించే హక్కులను కోల్పోతున్నారన్నారు. వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యంగా మారిందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాజదాని అమరావతిని విచ్ఛిన్నం చేయటానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మూడు ముక్కలాటతో రాష్ట్రాన్ని అదోగతి పట్టిస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు నా యుడును ముఖ్యమంత్రిని చేయ టానికి సైనికుల్లా పోరాటం చేయాలని బొల్లు శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు న్యాయవాది శ్రీనివాసులు, మహమ్మద్‌రఫీ, యుగంధర్, చితంబర, ఆధినారాయణ, బాబు, మస్తాన్, బొల్లు హనుమంతరెడ్డి, కుమార్, నల్లబోతుల శ్రీనివాసులు, బొల్లు చంద్రశేఖర్‌రెడ్డి, లక్ష్మీదేవి, మహబూబ్‌బీ, అనసూయ, బొల్లు తిరుమలరెడ్డి, సుంకప్ప, తిమ్మప్ప, నాగరత్నమ్మ, ప్రమీల, శ్రీరాములు తదిరులు పాల్గొన్నారు.



మహిళలకు ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న బొల్లు శ్రీనివాసరెడ్డి

# అనంతపురం పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో టిడిపి సర్వసభ్య సమావేశం

## - సమావేశంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర నాయకులు





టిడిపి సర్వసభ్య సమావేశంలోని దృశ్యాలు

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

అనంతపురం నగరం రాంనగర్‌లోని టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో బుధవారం అనంతపురం పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆధ్వర యంలో టిడిపి సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులు, మాజీ మంత్రి నిమ్మలకిష్టప్ప, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావులకేశవ్, మాజీ ఎమ్మెల్యేలు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, ఈరన్న, హనుమంతరాయ చౌదరి, కళ్యానదుర్గం ఇన్‌చార్జ్ ఉమామహేశ్వరనాయుడు, అనంతపురం మాజీ మేయర్ మదమంచి స్వరూప, ఆలం నరసానాయుడు, తలారి ఆదినారాయణ, శ్రీధర్‌చౌదరి, సుబ్రహ్మణ్యం, ఈటె స్వామిదాస్, మారుతికుమార్‌గౌడ్, విజయశ్రీరెడ్డి, సంఘ తేజశ్విని సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకుందాం

## - తెలుగుయువత నేత నారాయణరెడ్డి

పామిడి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

టిడిపి పశ్చిమ రాయలసీమ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపా ల్‌రెడ్డిని గెలిపించుకుందామని ఆపార్టీ తాడిపత్రి నియోజకవర్గ తెలుగుయువత అధికార ప్రతినిధి నారాయణ రెడ్డి, టిపిడబ్ల్యూ సభ్య లు సోము పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలో బుధవారం జరిగిన టిడిపి పశ్చిమ రాయలసీమ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి నామి నేషన్ కార్యక్రమానికి ఆపార్టీ తాడిపత్రి నియోజక వర్గ తెలుగుయువత అధికార ప్రతినిధి నారా యణరెడ్డి, టిపిడబ్ల్యూ సభ్యులు సోము హాజరయ్యారు. ఈమేరకు ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డితో చర్చించిన అనంతరం వారు మాట్లాడుతూ విద్యావంతులకు జాబ్ క్యాలెం డర్‌ను ప్రకటిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదిశగా చర్యలు చేపట్టక పోవటంతో నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగు తోందన్నారు. వైసీపీ పాలకులు అరాచక పాలనను కొనసాగిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ మం టగలుపుతున్నారని విమర్శంచారు. పాలకుల నిర్లక్ష విధానాలతో ప్రజలు జీవించే హక్కును కోల్పోతున్నారన్నారు. పెద్దవడుగూరు మండలంలోని 960 పట్టభద్రుల ఓట్లు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికే వస్తాయని ఆదిశగా చర్చలు జరుపుతున్నట్టు వివరించారు. విద్యావంతులు చైతన్యమై ఎమ్మెల్సీ గా టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించి వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని నారాయణరెడ్డి, సోము కోరారు.



భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డితో నారాయణరెడ్డి, సోములు.

# ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి

శింగనమల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ఎదురించి, తన తిరుగు బాటుతో వారి వెన్నులో వణుకు పుట్టించిన రాయలసీమ పోరాట యోధుడు ఉయ్యాలవాడ నరసిం హారెడ్డి ఫిబ్రవరి 22న బ్రిటీష్‌ప్రభుత్వం ఉరి తీసింది. నేడు ఆ మహనీయుడు వర్ధంతి సందర్భంగా ఏపి రెడ్డి జనసంఘం అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కసిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, కార్యదర్శి రొద్దం సురేష్‌రెడ్డి, పగిడి రామకృష్ణరెడ్డి, అగ్రహారం నారాయణ రెడ్డి, రొద్దం అమర్‌నాథ్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కె.కృష్ణవేణిరెడ్డి, వెన్న పూస రామాంజినరెడ్డి, వాసుదేవరెడ్డి, పురుషోత్తంరెడ్డి, చంద్రబాబురెడ్డి తదితరులు నివాళులు అర్పించారు.



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# నామినేషన్‌కు పెద్ద ఎత్తున తరివెళ్లిన టీడీపీ శ్రేణులు



నామినేషన్‌కు బయల్దేరుతున్న టీడీపీ నేతలు

శింగనమల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ తరుపున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి నామినేషన్‌కు బుధవారం శింగనమల మండలం నుంచి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు దాసరి గంగాధర్, కుళ్లాయప్ప, చౌదరి, శ్రీని వాసులు, ఎం.ఆ దినారాయణ, బెస్త నారాయణస్వామి, డేరంగుల శంకర య్య, రంగస్వామి, పవన్, ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ఆత్మకూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని సనప గ్రామంలో బుధవారం కురబ మాధవయ్య (35సం) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. స్థానిక ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపిన వివరాలు మేరకు సనప గ్రామానికి చెందిన కురుబ హనుమంతు కొడుకు మాధవ య్య వ్యవసాయం చేసి జీవనం సాగిం చేవారన్నారు. రోజు మాదిరిగానే నిన్నటి రోజున కౌలుకు తీసుకున్న పొలంలో వేరుశెన గపంట వేసి ఉండి అడవి పందులు రాకుండా కాపలా ఉండటానికి రాత్రి చేను దగ్గరికి పొలంలోనే నిద్రపోగా, ఉదయం ఎంత సేపటికి ఇంటికి రాక పోగా పొలంలోకి వెళ్లి చూడగా అలాగే పడుకున్న వ్యక్తి పడుకున్న ట్లుగానే చనిపోయి ఉన్నాడని తెలిపారు. చనిపోయిన వ్యక్తి శరీరంపైనా ఎలాంటి గాయాలు కాలేదన్నారు. మృతునికి బార్య హేమలత, కొడుకు భాను, కూతురు ప్రియాంక ఉన్నారన్నారు. మృతుని భార్య హేమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామన్నారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని ఎస్ఐ తెలిపారు.



మృతి చెందిన మాధవయ్య

# గుర్తు తెలియని వాహనం ఢీ - యువకుడు మృతి

అనంతపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త బ్యూరో

పావగడ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజవంతి గ్రామ సమీపంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో తేజస్‌కుమార్ (26) అనే యువకుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాల మేర కు మంగళవారం రాత్రి తొమ్మిది గంటల 30 నిమిషాలు పది గంటల మధ్య లో తేజస్ కుమార్ కెఏ జీరో సిక్స్ ఇపి 8245 నెంబర్‌గల ద్విచక్ర వాహ నంలో పావగడకు వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



రోడ్డుప్రమాదంలో మృతి చెందిన తేజస్ కుమార్

# ఎస్కేయూ మృత్యుంజయ హోమం ఆపాలి

## - ఈస్ట్ వెస్ట్ గ్రాడ్యుయేట్ పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న ఈస్ట్ వెస్ట్ గ్రాడ్యుయేట్ పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వర్లు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ఎస్కేయూ మృతు ఉయంజయ హోమం ఆపాలని ఈస్ట్ వెస్ట్ గ్రాడ్యుయేట్ పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆయన బుధ వారం అనంతపురం నగరంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకంగా ఉన్నటువంటి శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలో వీసి రామకృష్ణారెడ్డి నిర్వహించబోతున్న మత్యుంజయ హోమం శాస్త్రీయ ఆలోచనలకు మూఢ నమ్మకాలకు పునాదిగా వేస్తున్నారన్నారు. ఈ నెల 24న తేది నిర్వహించబోతున్న మృత్యుంజయ హోమాన్ని విరమించుకోవాలని అదే విధంగా రిజిస్ట్రార్ లక్ష్మయ్యతో విడుదల చేసినటువంటి సర్క్యులర్ ఫ్యాకల్టీతో 500 రూపాయలు నాన్ టీచింగ్ ఫ్యాకల్టీతో 100వసూలు చేయడం ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌డిపిఎస్ (గంజాయి) కేసులో ఇద్దరికి ఏడాది జైలు శిక్ష

## - రూ.10వేలు జరిమాన విధింపు

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధజలోని ఎన్‌డిపిఎస్ కేసులో గుజ్జల నాగరాజు, బండారు అశోక్ కుమార్‌లకు ఏడాది జైలు శిక్ష రూ.10వేలు జరిమానా విధిస్తూ అనంతపుంర ఫస్ట్ ఏడిజె కోర్టు జడ్జి రమేష్ తీర్పు వెలువరించారు. 2020 సంవత్సరంలో ఈ ఘటనపై అనంతపురం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు 282/2020, యు/ఎస్ 8(సి), ఆర్/డబ్ల్యూ 20(బి) (3) (బి) ఆఫ్ ఎన్‌డిపిఎస్ యాక్ట్ నమోదైంది. అప్పటి అనంతపురం రూరల్ సిఐ మురళీధర్‌రెడ్డి, ఎస్సై నబీరసూల్‌లు దర్యాప్తు చేపట్టి ఈ కేసులో చార్జి షీట్ దాఖలు చేశారు. అన్ని కోణాల్లో ఈ కేసును సమగ్రంగా విచారించి జడ్జి నింధితులకు ఏడాది జైలు శజక్ష రూ.10వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. పక్కాగా దర్యాప్తు చేసిన సిఐ, ఎస్సైలను ప్రాసిక్యూషన్ తరుపున వాదించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీనారాయణరెడ్డి, కోర్టు కానిస్టేబుల్‌ను జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి అభినందించారు.

# ఉరవకొండకే తలమానికం శ్రీ గవిమఠ సంస్థానం..!

## - రేపటి నుండి శ్రీ చంద్రమౌళీశ్వరుని బ్రహ్మోత్సవాలు - 24న కంకణధారణ కార్యక్రమంతో అంకురార్పణ - మార్చి 1న 'మహా రథోత్సవం' 2న లంకాదహనం


శ్రీ గవి సిద్ధేశ్వరస్వామి మూలవిరాట్


శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి మూలవిరాట్


ముస్తాబవుతున్న బ్రహ్మరథం దృశ్యం


మైసూరు తరహాలో నిర్మించిన ప్యాలెస్


పీఠాధిపతి శ్రీజగద్గురు చెన్న బసవ రాజేంద్ర మహాస్వామి


మఠం ఉత్తరాధికారి శ్రీ కరిబసవ రాజేంద్రస్వామి


మఠం సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ

ఉరవకొండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ఉరవకొండకే తలమానికంగా నిలుస్తున్న తెలుగు రాష్ట్రాలతోపాటు కర్నాటకలోనూ ప్రసిద్ధి చెందిన పట్టణంలోని శ్రీగవిమఠ సంస్థానం బ్రహ్మోత్స వాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. మఠంలో వెలసిన శ్రీ చంద్రమౌ ళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు శ్రీ శుభకృత్‌నామ సంవత్సరం పాల్గుణ శుద్ధ పంచమి ఈనెల 24వ తేదీ శుక్రవారం నుండి ప్రారంభమై మార్చి 3వ తేదీ శుక్రవారం వరకు జరుగనున్నాయి. మఠం 8వ పీఠాధిపతి జగద్గురు శ్రీ చెన్న బసవ రాజేంద్రమహాస్వామి ఆధ్వర్యంలో దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమీషనర్, మేనేజర్ కె.చిట్టెమ్మ పర్యవేక్షణలో సాంప్రదాయ పద్ధతి ప్రకారం బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. శ్రీ వీరశైవ ఆగమశాస్త్రం ప్రకారం 24న పాల్గుణ శుద్ధ పంచమి శుక్రవారం రాత్రి జరిగే కంకణధారముతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగనుండగా 25న శనివారం షష్టి రాత్రి నాగాభరణ ఉత్సవం, 26న సప్తమి ఆదివారం రాత్రి నెమలి వాహనోత్సవం, 27న అష్టమి సోమవారం ఉదయం పీఠాధిపతులు శ్రీ చెన్నబసవరాజేంద్ర మహాస్వామివారి అడ్డపల్లకీ ఉత్సవం జరుగనుంది. అదేరోజు రాత్రి శ్రీ ఐరావత వాహనోత్సవం జరుగనుంది. 11న నవమి మంగళవారం మధ్యాన్నం 1 గంటకు మహాగణారాధన, రాత్రి బసవేశ్వర వాహనోత్సవం జరుగనుంది. మార్చి 1న దశమి బుధవారం సాయంత్రం 4:35 గంటలకు శ్రీ చంద్ర మౌళీశ్వరుడి మహారథోత్సవం జరుగుతుంది.

2న ఏకాదశి గురువారం రాత్రి 7:30 గంటలకు లంకాదహనం జరుగనుండగా 3న ద్వాదశి సోమ వారం రాత్రి శ్రీఅశ్వవాహనోత్సవం అనంతరం వసంతో త్సవంతో బ్రహ్మో త్సవాలు ముగియనున్నాయి. కాగా రథోత్సవం రోజు సాయంత్రం 6.30 గంటల ను ండి 8 గంటల వరకు భక్తి ప్రవచనములు ధార్మిక, ఆధ్యాత్మిక ప్రబోదన కార్యక్రమాలు, అమ్మ తొలిదైవం సామాజిక సాంస్కృతిక స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు పాటిల్ రాజశేఖర్ పర్యవేక్షణలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి.

**గవిమఠ సంస్థానం విశిష్ట చరిత్ర :** శ్రీగవిమఠ సంస్థానానికి వందల సంవత్సరాల చరిత్ర ఉంది. శైవ మత ప్రచారం కోసం దాదాపు రెండు శతాబ్దాల క్రితం ప్రారంభమైన ఈ గవిమఠంను శ్రీకరిబసవ రాజేంద్ర స్వామి ప్రారంభించినట్లు తెలు స్తోంది. మఠం దినదినాభివృద్ధి చెందుతూ గవిమఠంలో వెలసిన శ్రీచంద్రమౌ ళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మహా రథోత్సవ నిర్వ హణ క్రీ.శ. 1814 లో ప్రారంభమైంది. 1823 మధ్యకాలంలో మైసూరు మహారాజుకు అన్నం చూస్తే పురుగుల మాదిరిగా కనిపించే విధంగా బాధపడేవారని తీవ్ర మనోచింతనతో ఉన్న ఆయనను శ్రీకరిబసవ రాజేంద్ర మహాస్వామి వారు ఆ చింతనను దూరం చేయడంతో మైసూరు మహరాజు స్వయంగా స్వామి వారి కాలికి గండాఎంక్డేరం తొడిగి సత్కరించారు. మొలకాల్మూరు సమీపంలో బుడ్డన హళ్లి గ్రామా న్ని జాగీరుగా ఇచ్చి 30 మనువుల వెండితోపాటు ఒక గజరా జును దాని పోషనార్థం 30 ఎకరాల మాన్యాన్ని అందజేశారు. ఈనేపథ్యంలో శ్రీకరి బసవస్వామి వారు శైవ మత ప్రచారంలో దేశ సంచారం చేస్తూ వివిధ ప్రాంతాల్లో దాదాపు 770 వరకు ఆంధ్ర, కర్నాటక ప్రాంతాల్లో శాఖా మఠాలను నెలకొల్పారు. వాటి నిర్వహణకు మాన్యాలు సేకరించారు. ఈ క్రమంలో గవి మఠం అన్ని హంగులతో విరాసిల్లుతుండగా ప్రభుత్వ పాఠశాలకు, ఆసుపత్రికి స్థలాన్ని దానంగా అందచేశారు. మఠం ఆవరణలోని స్థలాలను వినియోగించుకుంటూ జీవనోపాధి ఏర్పాటు చేసుకొని పలువురు ప్రజలు జీవి స్తున్నారు. 1982లో రథోత్సవం అనంతరం లంకా దహనం రోజు ప్రమాదంలో పురాతన అపురూపమైన రథం దగ్ధమైంది. ఆ తరువాత నూతన రథం తయారికి అవాంతరాలు, నిధుల సమస్యలు ఎదురైనా ఎట్టకేలకు ప్రస్తుత పీఠాధిపతుల కృషితో నిర్మాణం పూర్తి చేసుకుని నూతన రథం తయారు కావడంతో ప్రతి యేడాది బ్రహ్మోత్సవాలు తిరిగి నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి.

**భక్తుల సౌకర్యార్థం పకడ్బందీ చర్యలు :** బ్రహ్మోత్సవాలు జరిగే వారం రోజులు ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక ప్రాంతాలనుండి తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతోందని శ్రీ గవిమఠ సంస్థానం దేవాదాయ, ధర్మాదాయశాఖ సహాయ కమీషనర్, మేనేజర్ కె.చిట్టెమ్మ తెలిపారు. ఇప్పటికే మఠం ఆవరణాన్ని శుభ్రం చేయించి చలువ పందిళ్ల వేయించామని తెలిపారు. భక్తులకు నీడ, తాగునీటి వసతి సౌకర్యాలు ఏర్పాటవుతున్నాయన్నారు. బ్రహ్మరథోత్సవం రోజు పెద్దఎత్తున భక్తులు తరలిరానుండటంతో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీస్, అగ్నిమాపక, రెవిన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్ తదితర శాఖల సమన్వయంతో పటిష్ట చర్యలు చేపడుతున్నామని వివరించారు.

# ఎక్కడ శాంతి భద్రతలు పక్కాగా ఉంటాయో అక్కడ అభివృద్ధి సాధ్యం

## - అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్ - వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా సాయుధ దళాల పరేడ్‌ను జిల్లా ఎస్పీతో కలిసి తనిఖీ చేసిన డిఐజి

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ఎక్కడ శాంతిభద్రతలు పక్కాగా ఉంటాయో అక్కడ అభివృద్ధి సాధ్యమని అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ అభిప్రాయ పడ్డారు. వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా సాయుధ దళాల పరేడ్‌ను జిల్లాఎ స్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లితో కలిసి ఆయన తనిఖీ చేశారు. పరేడ్‌తోపాటు పోలీసు జాగిలాల ప్రదర్శన, మాబ్ ఆపరేషన్, విఐపిలకు భద్రతలు కల్పించడంపై నిర్వహించిన డెమోలను సమీక్షించారు. ముందుగా ఏఆర్ సాయుధ బలగాల నుంచి డిఐజి ఎస్పీలు గౌరవవందనం స్వీకరించారు. పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి క్షుణ్ణంగా చెక్ చేశారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి డిఐజి మాట్లాడుతూ.. పరేడ్ చక్కగా చేశారని అభినందిస్తూ అందరికీ రివార్డు ప్రకటించారు. పోలీసులు ఎప్పుడూ విధుల్లో కచ్చితత్వం ఉండాలని, యూనిఫాంలో ఉన్నప్పుడు ప్రజలు మనల్ని గమనిస్తుంటారు. క్రమశిక్షణ, అంకిత భా వంతో పని చేయాలన్నారు. ఇదే స్ఫూర్తిని మును ్ముందు కొనసాగించాలన్నారు. డిఐజి, ఎస్పీలతోపాటు అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, హనుమంతు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, ఆర్.ఐ. హరి కృష్ణ, ఎస్సై నబీ రసూల్, ఆర్ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.


సాయుధ దళాల పరేడ్‌ను జిల్లా ఎస్పీతో కలిసి తనిఖీ చేస్తున్న డిఐజి

# గాయపడిన వైస్ ఎంపిపిని పరామర్శించిన ఎమ్మెల్యే

కదిరి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

కదిరి రూరల్ మండల వైఎస్ ఎంపిపి ఆనంద్‌నాయక్, అతని భార్య మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా బుధవారం కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఆర్డిటి వైద్య శాలకు వెళ్లి వైస్ ఎంపిపి, అతని భార్యను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏ చిన్న కష్టం వచ్చినా నాయకులకు, కార్యకర్తలకు వెన్నంటే ఉంటానన్నారు. తీవ్ర ప్రమాదం ఎదురైతే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి తోట అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా అగ్రిబోర్డు మెంబర్, సర్పంచు మణికంఠ నాయక్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


గాయపడిన వైస్ ఎంపిపిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

# దగ్ధమవుతున్న అడవులు..!

( మొదటి పేజీ తరువాయి ) నాగరికత పెరిగేకొద్ది చుట్టూ ఉన్న సహజ వనరులు అభివృద్ధి పరుచుకోవాల్సిన మనుషులు...వాటిని నాశనం చేస్తూ రాబోవు విపత్తును ఎదురు పయనిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రానికి అయిదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మల్లమ్మకొండ ఉమ్మడి జిల్లాలోనే ఎక్కువ విస్తీర్ణం కలదు. ఒకప్పుడు వెలకట్టలేని అటవీ సంపద, కోట్ల జీవరాసులకు ఆవాసంగా ఉండేది. గత దశాబ్దాలకాలం నుండి అటవీ సంరక్షణపై ప్రభుత్వాల పర్యవేక్షణ కరువవడంతో ఎడారిగా మారిపోతోంది. గుర్తుతెలి యని వ్యక్తులు నిప్పు పెట్టడంతో గత కొద్దిరోజుల నుండి చెలరేగిన కార్చిచ్చులో దహనమైపోతోంది. అడవుత సంరక్షణకోసం ప్రభుత్వాలు వేలకోట్లు ఖర్చుపెడు తున్నా అటవీ అధికారుల నిర్లక్ష్యవైఖరితో అడవుతు నాశనమైపోతున్నాయి. ఎండాకాలం రాగానే గ్రామాల్లో పర్యటించి అడవుత సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అటవీఅధికారులు తమకేమి పట్టనట్లు ఉంటున్నారు. వాతావరణాన్ని సమన్వయపరచి సకలజీవరాశులకు రక్షణనిస్తూ పశుపక్షాదుల సహజ ఆవాసాలు ఒకరాత్రిలో కాలిబూడిదైపోతున్నాయి. నాశనమైపోతున్న అడవుల సంరక్షణపై అలసత్వం ప్రదర్శిస్తున్న అటవీఅధికారులను బాధ్యులుగా చేయాలని పర్యావరణవేత్తల అభిప్రాయంగా ఉంది. సరిగా విధులను నిర్వర్తించని అటవీ అధికారులను, అడువులకు నిప్పుపెట్టే దుండుగులను గుర్తించి చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ ప్రజల్లో ఉంది. ఉమ్మడి జిల్లా అంతట ఎడారి ఛాయలు.. దీనికితోడు తీవ్రమైన ఎండలు, సేద్యపు విస్తీర్ణంలో తగ్గు దల.. ఆహారభద్రతతో ప్రజానీకం వలసలు...ఇలాంటి లక్షణాలతో దశాబ్దాల కాలం నుండి ఉమ్మడి అనంత జిల్లాలో విలక్షణ జీవన విధానాన్ని ప్రజలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలకు సంక్షేమం మీద ఉన్న దృష్టి సహజవనరుల సంక్షేమం మీద లేకపోవడం ఈ దుస్థితికి కారణం. ఇప్పటికైన ప్రభుత్వాలు,అధికార యంత్రాంగం మేల్కొని ఎడారిబారి నుండి కాపాడడానికై అంతరించిపోతున్న అటవీసంపదను సంరక్షించడానికై తక్షణచర్యలు చేపట్టాలనే డిమాండ్ ప్రజల్లో ఉంది.


దగ్ధమవుతున్న కొండలు

# సామాన్యులు ఎన్నికైతే ప్రజాస్వామ్యానికి మనుగడ

( మొదటి పేజీ తరువాయి ) జల్లి విల్సన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉపాధ్యాయులు, నిరుద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కారం కావాలంటే ప్రజా సేవ పట్ల అంకిత భావం,క్రమశిక్షణ కలగిన నాయకత్వం అవసరమన్నారు. పార్లమెంటు, శాసనసభ, శాసనమండలిలో మతోన్మాదులు, కోటీశ్వరులు, బడా పారిశ్రామిక వేత్తలు ప్రజా ప్రతినిధులుగా కూర్చోని ప్రజా ధనాన్ని వృథాగా ఖర్చు చేస్తున్నారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య, చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రామాంజినేయులు, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్‌బాబు, ఎఐఎస్ఎఫ్‌రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు, మాజీ రాష్ట్ర నాయకులు నారాయణస్వామి, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున, కర్నూలు జిల్లా నాయకుడు గిడ్డయ్య, నంద్యాలజిల్లా నాయకుడు రంగానాయుడు, కడప జిల్లా నాయకుడు నాగసుబ్బారెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు శ్రీరాములు, రమణ, రాజేష్‌గౌడ్, మల్లికార్జున, కుళ్లాయ్‌స్వామి, చిరంజీవి, సంతోష్‌కుమార్, ఆనంద్‌కుమార్, ఆరు జిల్లాల ఎస్టీయు, యూటిఎఫ్‌అధ్యక్షులు, కార్యదర్శిలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# భక్తుల కోలాహాలం మధ్య హేంజేరు సిద్ధేశ్వరస్వామి చిన్న రథోత్సవం

## - దాత శ్రీరామేగౌడ్ చే నూతన చిన్న రథోత్సవం ఏర్పాటు

అమరాపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హేంజేరు సిద్ధేశ్వర స్వామి చిన్న రథోత్సవం భక్తుల కోలాహాలటం మధ్య వైభవంగా బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి ఉత్సవ మూలవిరాట్ కు పంచామృతాభిషేకం తదితర పూజలు నిర్వహించి ప్రత్యేక పూలతో సుందరంగా అలంకరింపజేసి విశేష పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటి చైర్మన్ మంజునాథ్, దేవాదాయ శాఖ ఈఓ నాగేంద్రప్రసాద్ రావులు సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవ మూర్తిని రంగుర ంగుల పూలతో అలంకరణ చేసి ఆలయ ప్రాంగణంలోనున్న చిన్న రథోత్స వానికి మేళాతాళాలతో భాజా భజేంత్రిల సమక్షంలో శివనామస్మ రణలు చేస్తూ తీసు కోచ్చారు. కర్నాటక రాష్ట్రం దొడ్డఉల్లికంటే గ్రామానికి చెందిన శ్రీరామే గౌడ్ తన ఉదారతతో దాదాపు రూ. 65 లక్షలు వెచ్చించి చిన్న రథోత్సవాన్ని ప్రత్యేక శిల్ప కళాకారులతో తీర్చి దిద్దారు. చిన్న రథోత్సవాన్ని రంగురంగు పూల తో అలంకరణ చేసి స్వామి యొక్క ఉత్సవ మూర్తిని ఇందులో ప్రతిష్టాపన చేశారు. ఆంధ్ర, కర్నాటక కు చెందిన భక్తులు శివనామ స్మరణలు చేస్తూ చిన్న రథోత్సవాన్ని భక్తి శ్రద్దలతో పాదు గట్ట వరకు లాగారు. భక్తులు రథో త్సవంపై బొరుగులు, బెల్లం అరటి పండ్లు విసిరి భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భ:గా ఏలాంటి వాంచనీయ సంఘటనలు జరుగ కుండా. అమ రాపురం ఎస్ఐ వెంకటేశ్వర్లు సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఇందులో గుడిబండ, రొళ్ల ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్న రథో త్సవం దాత శ్రీరామేగౌడ్ కుటుం బ సభ్యులు పాల్గొని సిద్ధేశ్వరస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు రథోత్సవానికి కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ తిప్పేస్వామి, గ్రామ కార్యదర్శి నరేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


విశేష పూజలు అందుకుంటున్న సిద్ధేశ్వరస్వామి


వైభవంగా చిన్న రథోత్సవం

# బిసిల అభ్యున్నతి జగన్‌తోనే సాధ్యమైంది

## - ఎంఎల్‌సి ఇక్బాల్

హిందూపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు అగ్రతాంబూలం ఇవ్వడం జరిగిందని స్థానిక వైసిపి ఇన్‌చార్జ్, ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం తన నివాసంలో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. రెండు రోజుల క్రితం 18 ఎంఎల్‌సి స్థానాలకు 14 మందిని ఒసి యేతర వారిని ఎంపిక చేసిందని గుర్తుచేశారు. అంతే కాకుండా మున్సిపల్‌చైర్‌పర్సన్, జెడ్‌పిచైర్‌పర్సన్, కార్పోరేషన్‌చైర్మన్లు, తదితర పదవుల్లో వైసిపి ప్రభుత్వం వెనుకబడిన వర్గానికే పెద్దపీట వేసిందని అంకెలతో సహా వివరించారు. హిందూపురం మున్సిపల్‌చైర్‌పర్సన్ స్థానం జనరల్ కోటాకు రిజర్వు అయినప్పటికి బిసి వాల్మీకి మహిళకు ప్రభుత్వం కేటాయించిందన్నారు. తెలుగుదేశం పార్టీ తమది బిసిల పార్టీ అని చెప్పుకో వడమే కాని వారికి ఏనాడు సరైన న్యాయం చేయలేదన్నారు. కేవలం బిసిలు, మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూసి ఎన్నికల ముందు హడావు డిగా పదవులు కేటాయించ డం ఒక డ్రామా అన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలు ఆ పార్టీకి ఘోరపరాజయం కట్ట బెట్టారన్నారు. లోకేష్ పాద యాత్రకు జనం స్పందన లేదని, ఏ రాష్ట్రంలో తిరు గుతున్నాడో ఆయనకే తెలి యదని ఎద్దేవా చేశారు. పవ న్‌కళ్యాణ్ వారాహి రథ యాత్ర ఎందుకు కోల్డ్‌స్టోరే జిలో పడిందని ప్రశ్నించారు. సమావేశంలో టిడిపి, జనసేనపై తీవ్రంగా విమర్శిస్తూ చలోక్తులు విసిరారు. ఈ సమావేశంలో ము న్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఇక్బాల్

# పన్ను వసూళ్ల టార్గెట్ రూ.6 కోట్లు

## - బెదిరించి కాదు - నచ్చచెప్పి వసూళ్లు చేయండి - మున్సిపల్ కమీషనర్

హిందూపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ఈ ఆర్థిక సంవత్సరంలో హిందూపురం పురపాలక సంఘం పన్నుల వసూళ్ల ద్వారా 6 కోట్ల రూపాయల లక్ష్యాన్ని అధిగమించాలని మున్సి పల్ కమీషనర్ వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. బుధవారం స్థానిక మున్సి పల్ కార్యాలయం సమావేశపు హాల్‌లో నోడల్ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆస్తి, నీటికొళాయిల పన్నుల ద్వారా ఈ మార్చిలోపు 6 కోట్ల రూపాయల లక్ష్యాన్ని సాధించాలని ఇందులో ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని కోరారు. వసూళ్ల చేసే సమయంలో ప్రజల వద్దకు వెళ్లినప్పుడు వారిని బెదిరించే దోరణిలో కాకుండా నచ్చచెప్పి వసూలు చేయా లని సూచించారు. మున్సిపాలిటీలోని అన్ని సచివాలయాల్లో వున్న పది మంది వాలంటీర్లు, పది మంది సెక్రటరీల చొప్పున ప్రతి ఒక్కరు రోజుకు ఒక అసైన్‌మెంట్ అయినా పూర్తి చేయాల్సి వుంటుందన్నారు. ఇప్పటికే 60 శాతంపైగా పన్ను వసూళ్ల జరిగిందని మిగిలిన టార్గెట్ మార్చి 15లోపు పూర్తి చేయాల్సి వుంటుందని ఆయన తెలియచేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారి, అసిస్టెంట్ సిటీప్లానర్ పాల్గొన్నారు.


పన్నుల అంశంపై మాట్లాడుతున్న కమీషనర్

# ఏఆర్‌లోని విభాగాలను తనిఖీ చేసిన అనంతపురం రేంజ్ డిఐజి, ఎస్పీలు







తనిఖీలు నిర్వహిస్తున్న అనంతపురం రేంజ్ డిఐజి, ఎస్పీ

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

వార్షిక తనిఖీల్లో భాగంగా బుద్ధ వారం అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్, ఎస్పీ పక్కీరప్ప కాగి నెల్లిలు కలిసి జిల్లా ఏఆర్‌లోని వివిధ విభాగాలను ఇన్స్‌పెక్షన్ చేశారు. ఇందులో భాగంగా ఏఆర్ అదనపు ఎస్పీ, డిఎస్పీ, ఆర్ వెల్ఫేర్, ఆర్ఐ అడ్మిన్, ఎంటి తదితర విభాగాలను తనిఖీ చేశారు.